# పసిడి కలలు

రచన:
శ్రీ ఎస్. కృష్ణ

(గతసంచిక తరువాయి)

తనపట్ల రవి ఆప్యాయతను చూపిన సుచరిత అమ్మ మనస్సు సంతోషంతో ఉప్పొంగిపోయింది. అలాగే నవ్వుతూ స్కూలుదాకా రవిని విడిచిపెట్టను వెళ్లింది.

ఇదేమిటండీ! ఇదేం టౌనా! రోడ్ యాక్సిడెంట్సు అని భయపడి స్కూలుదాకా దిగవిడిచిపెట్టడం. పల్లెటూర్లో ఎందుకండీ ఈజాగ్రత్తలు. నవ్వుతూ విష్‌చేసి మాట్లాడు తున్నాడు ప్రైమరీస్కూల్ హెడ్‌మాష్టరు చంద్రశేఖర్.

పల్లెటూరు అని పిల్లల్ని వదిలెయ్యలేం; రవి అమాయక చక్రవర్తి అని చెప్పలేం కాని, ఆవేశం పట్టువల మినహా ఆలోచనలేని పసిమనస్సు వాడిది. నీతి నిజాయితీ అంటూ మనం నైతికసూత్రాలు వల్లెవేసి వదిలిపెడితే పరిస్థితులతో సమన్వయం తెలియక పసిబిడ్డలు బలైపోతారు.

ఏమిటి? బడినుంచి ఇంటికి, ఇంటినుంచి బడికి వచ్చే లోపునే. ఆశ్చర్యంగా చూశాడు హెడ్‌మాష్టరు.

ఏం కాదని నాకూ తెల్సింది. అయినా రవిని నేను ప్రస్తుతానికి లోకంలోకి ఒంటరిగా పంపలేను. వాడికి ఆవేశంతోపాటు ఆలోచన నిచ్చి మరీ పంపిస్తాను. టైమయి పోయింది. వస్తాను స్కూలు కెళ్ళాలిగా.

ప్రైమరీస్కూల్ హెడ్‌మాష్టరుగా నాకీ కొలువు. హైస్కూల్ హెడ్‌మిస్ట్రెస్‌గా మీకీబాధ తప్పవు కదండీ!

నో, మీది డబుల్ డ్యూటీ. మీరు సెవెన్త్‌కూడా ప్రస్తుతం పాఠాలు చెప్తున్నారు కదండి.

అవును. గుడ్‌బై మళ్ళా కలద్దాం.

ప్రైమరీస్కూలొకదగ్గర, హైస్కూలొకదగ్గర. ఎవ్వరూలేని తనకు జీవితమే సమస్య. టీచర్స్ తక్కువ, పాఠాలు జరగడంలేదు. పుస్తకాలు రావడంలేదు! తీరా అది వచ్చాక టీచర్సు ఉండరు. వెనక్కి తిరిగిచూస్తే పరీక్షలు. ఇన్నీ చేస్తే విద్యార్థులు చదువుతారా? అది వేరేవిషయం.

సెవెంత్ పబ్లిక్‌లోపల లెసన్స్ అన్నీ పూర్తయ్యేలా లేవు. హైయ్యర్ క్లాసెస్‌కి చెప్పే టీచర్సు ఎవ్వరూ సెవంత్‌కి చెప్పడానికి, అది అడిషనల్ వర్కు కనుక అంగీకరించడం లేదు, గత్యంతరంలేనిపరిస్థితులలో చంద్రశేఖర్ ప్రైమరీస్కూల్ వర్కింగ్ అవర్స్ అయిపోయ్యాక సెవెంత్ లెసన్స్ చెప్తున్నారు. ఆమాటకొస్తే అది ఓవర్ బర్డనే అతనికి.

మీకెలా థాంక్స్ చెప్పాలో తెలియడంలేదు శేఖర్‌గారు. చాలా శ్రమ తీసుకొంటున్నారు.

థాంక్స్! నాకా? ఎందుకు? మీలాగా సిన్సియర్‌గా పని చేసే హెడ్‌మిస్ట్రెస్‌లు చాలా తక్కువమంది ఉంటారు. నేను మీకు సహాయం చెయ్యడం నాకే సంతోషం. చెదలు పడుతున్న మన రాజకీయవ్యవస్థలోని లోపాలన్నీ మనం తీర్చలేం కాని మనచేత నయినంతగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం మన ధ్యేయం. బైదిబై, రవి ఎలా చదువుతున్నాడు.

చాలా బాగా చదువుతున్నాడు. మీటీచింగ్‌లో ఎలా చదువుతున్నాడనే ప్రశ్న ఉదయించదు మరి.

నో! నే నంగీకరించను. తల్లిగా రవిని కళ్ళలో పెట్టు కొని పెంచుతున్న మీకే ఆ క్రెడిట్.

పూర్వంలో తమ సంభాషణ సుచరిత మనస్సులో మెద లింది. మూడునెలల పరీక్షలు. పరీక్షహాల్లో గందరగోళపు వాతావరణం. హెడ్‌మిస్ట్రెస్ ఒక్కొక్క క్లాసుని పరిశీలించి చూస్తూ ముందుకు వస్తోంది.

మౌనమే వారి సమాధానం.

క్లాసులో టీచరు ఆన్సర్లు డిక్టేటు చేస్తున్నాడు.

ఈ మూడునెలలకాలంలో మీరేం చేస్తున్నారు, కాపీలు ఈ మూడునెలలోనే రాసితే పబ్లిక్‌లో ఏంవ్రాస్తారు. చూడండి, వెంకటేశ్వరరావుగారు మీరు టీచరనుకుంటాను. బాధ్యతకల్గిన ఉపాధ్యాయులు మీరు అని నేననుకుంటు న్నాను. బాధ్యతకల్గిన అనేమాటలో అవహేళన ధ్వనిం చింది వెంకటేశ్వరరావుకి.

ఆ....అవును. మేడం.

మీరు చేస్తున్నపని ఒక టీచరు చెయ్యవల్సిన పనేనా.

ప్రశ్నలు తెలియడంలేదంటే....

మీరు ఆన్సర్స్ డిక్టేట్ చేస్తున్నారు. అవునా?

ఎగ్జామినేషన్ కమెన్స్ అయ్యాక మీరు చెయ్యాల్సింది వాళ్ళు కాపీకొట్టకుండా చూడడం. ఆన్సర్లు డిక్టేటు చెయ్యడంకాదు. కఠినంగా ఉన్నాయి సుచరిత మాటలు!

అవమానంతో కందగడ్డలాగుంది. వెంకటేశ్వరరావు మొహం. దేశానికి వేరుపురుగులు ఉపాధ్యాయుల్లోకూడా ఏక్కువమందే ఉన్నారు. మరొక్కసారి నిత్యసత్యాన్ని మననం చేసుకొంది స్ట్రిక్ట్ హెడ్‌మాస్టర్ సుచరిత.

* * *

అమ్మా! అమ్మోయ్. పెద్దగా అరుస్తూ, అమ్మ మెడ చుట్టూ చేతులువేసి నీకో శుభవార్త విను. నేడు పరీక్షలు ఈరోజు చాలా బాగా వ్రాశాను. మరి మాస్కూలుకి ఇన్‌స్పెక్టరు వచ్చారు మామూలుగా ఎవరో పనిమనిషిలా క్లాస్‌లోకివచ్చి ఈ కాగితాల్లోని ప్రశ్నలకు సమాధానాలున్నాయని ఇచ్చి వ్రాసుకోమన్నాడు. అప్పుడు నేనా కాగితాలు తీసుకోలేదు. దీన్ని కాపీకొట్టడం అంటారు. ఈపని చెయ్యడం తప్పు అని చెప్పాను. అంతేకాదు. ఇన్‌స్పెక్టరు ప్రశ్నలకు వరుసగా సమాధానం నేనే చెప్పాను. గుక్కతిప్పుకోకుండాచెప్పి ఊపిరి తీసుకోవడానికి ఆగాడు బాబు.

మరి అమ్మా! ఆయన నాకీ పెన్ బహుమానంగా ఇచ్చాడు. మా హెడ్‌మాస్టరుగారుకూడా ఎంతగా మెచ్చుకొన్నారనుకొన్నావు; ఆ తర్వాత తెల్సింది. ఆయన మా హెడ్‌మాస్టర్‌తో కలిసిరావడంతో ఇన్‌స్పెక్టరని. రవి కళ్ళ నిండా సంతోషం, సుచరిత ఆనందం పట్టలేక బాబును ముద్దులతో ముంచెత్తింది.

'నేను ఒకేఒక్క బిడ్డను కంటాను. వాడ్ని లోకోత్తరున్నిగా తయారుచేస్తాను' అని తను ప్రతూల్ ఒడిలో మత్తుగానున్న అతనికళ్ళలోనే ఆరాధనగాచూస్తు అన్న మాటలు రివ్వున ఆమె మనస్సులో తిరుగసాగాయి.

ఏమిటీ! బాబు, మీకు అన్నివిషయాలు చెప్పేసాడా! నమస్తే సర్ కూర్చోండి. మంచం చూపించాడు రవి.

నువ్వేం చదువుతావురా రవీ.

నేను ప్రపంచరాజ్యాంగాలన్నీ చదువుతాను. దేశానికవసరమయిన క్రొత్తవిధానాలను రూపొందిస్తాను. బాబు మాటలో దృఢసంకల్పం - మాటల్లో పట్టుదల - కళ్ళలో వెలుగు - జీవితంపట్ల నమ్మకం - తేజస్విలా ప్రకాపిస్తున్నాడు రవి శేఖర్ కళ్ళకు,

రవి మనస్సులో గతంలో తాను చూసిన సినిమాతాలుకూ ఫైట్స్ గుర్తుకొస్తున్నాయి.

చూడండి సుచరితగారు! మీమీద ఆ వెంకటేశ్వరరావు దుష్ప్రచారం సాగిస్తున్నాడు. అర్థంలేని వెధవవాగుడంతా వాగుతున్నాడు. వాడివిషయంలో మీరు జాగ్రత్తగావుండాలి.

మీరేమనుకోకపోతే రవి ఫాదర్ ఎక్కడున్నారు. మీ శ్రీవార్ని పిలిపించండి, ఎమయ్యారు? ఒంటరిగా దిక్కుమొక్కు ఎవరూలేని పల్లెటూళ్లో....ఐ డోంట్ లైక్ ఇట్.




మా ప్రత్యేక తయారింపులు!!

* డి. ఆర్. ఫైన్ * మాసర్
* బజాజ్ ఫైన్ * ఐలెట్
* కూల్ టెక్స్ * కాపిటల్
* సంగమ్ ఇంటర్‌లాక్ * ఓవిన్
* టిప్‌టాప్ * కింగ్ కాంగ్
* కైరాజ్ * రాకెట్

ఇవికాక * జెట్టీలు * లండన్ * సిమిత * బాబి

అన్నిరకాల కలర్ షర్టులు మరియు ఫాన్సీరకాలు

అన్ని ప్రముఖ బట్టల షాపులలోనూ దొరుకును.

BAJAJ KNITTERS - Lakshminagar - Tirupur - 638 602.

శ్రీవారు గతించి చాలాకాలమయింది శేఖర్‌గారు.

వాట్?

అవును. బాబు పుట్టిననెలకు బోట్‌షైరుకు వెళ్తానని వెళ్ళి తుఫానులో చిక్కుకున్నారు. భయంకర సముద్ర కెరటాలమధ్య ఓ పసిపిల్లాడ్ని రక్షించడంలో కృతకృత్యుడు కాకుండానే మరణించారు. ఓ వారంరోజులతర్వాత ప్రతూల్ శవం క్రూరంగా ప్రకృతిచేత శపించబడి కుళ్ళిపోయి దొరికింది. తర్వాత కథ మామూలే. దిగులుగానున్న కళ్ళలో నిర్లిప్తత వెనకాలె పొంగివచ్చే ఆవేదన మనస్సున్న మనసుల్ని కదిలిస్తాయి. నా అనేవాళ్ళు నా కెవ్వరూ లేరు. ప్రతూల్‌కి ఉన్నా లేనట్టే లెక్క. వారి అవసరాల్లో నేను కన్పిస్తాను- కాని నా అవసరాలలో రారు.

ఆ పసిపిల్లవాడే అప్పుడు కన్పించకుండావుంటే - వాడి తల్లీ తండ్రి బోట్‌షైర్‌కు అప్పుడే రాకుండావుంటే - అర్థం లేని ఊహలు అసలు ప్రతూల్ బోట్‌షైరుకు వెళ్లకుంటే గతంలో సమాధి ఆయిన ఆలోచనలు అనుభవాలు సుచరిత గుండెల్లో సుడులు తిరుగుతున్నాయి.

నాచదువు వెనకాల నిరంతరశ్రమ ఉంది. నాజీవితంలో అడుగడునా గాదలున్నాయి. అందుకే ఫర్‌గెట్‌టిట్. గతాన్ని మనసులో దాచేసి భవిష్యత్తులో మన పిల్లలనుగూర్చి బంగారుకలలు కందాం. నిజం చెప్పడానికి ప్రయత్నిద్దాం. ఇందులో నిరంతరానందం ఉంది. రవి భవిష్యత్తుపట్ల, అచంచలవిశ్వాసం ఉదయిస్తున్న సూర్యునిలా సమంగా వెలుగుతోంది.

*     *     *

రవిని స్కూల్లో విడిచిపెట్టిన సుచరిత మనస్సు మనస్సులో లేదు. చెప్పలేని ఆరాటం మనస్సులో. కరక్టుగా అదేరకం ఆందోళన ప్రతూల్ బోట్‌షైరుకు వెళ్ళేరోజు కూడా వుంది. రాబోయే ఆపదను సూచిస్తూ మనస్సునకు చేసే హెచ్చరికేమో? సాయంత్రం రవి నెప్పుడు చూస్తానా అని సుచరిత మనస్సు పరితపిస్తోంది.


రవి మనస్సు నిండా రాత్రి అతను రెండోసారి చూసిన సినిమాలో ఫీట్సు గిర్రున తిరుగుతున్నాయి. లోకంలో అన్యాయాన్ని ఎదుర్కొన్న హీరో రవిని ఆప్యాయంగా పిలుస్తున్నాడు. అప్పను తనుకూడా అలా ఆప్యాయాన్ని ఎదుర్కోవాలి ధర్మసంస్థాపనే తన ధ్యేయం, ఎన్నడూ పరాకుగా ఉండని రవిని శేఖర్ గమనిస్తూనే ఉన్నాడు.

కళ్ళముందు రంగురంగుల సినిమా. నాలుగైదు లారీల మీదనుంచి హీరో దూకడం, హీరోయిన్‌ను రక్షించడం, హీరోధాటికి ఎంతమంది ఆగలేకపోవడం ఇవన్ని మన

***

సురేష్ ప్రొడక్షన్స్‌వారి
''శ్రీ కట్నలీలలు'' లో
రాజా - అహల్య.

***



స్సులో తిరుగుతున్నాయి. ఆ పసిమనస్సుకు ఇదేవీ అసాధారణ విషయాలుకావు. వచ్చినగుండాలలో ఒకని చేతి నిండా ఉందని హీరో వందమందిపైగా వారందరిని తన్నడం అవి సాధారణవిషయంకాదు రవి పసిమనస్సుకు, రాజ్యాంగాలనుగూర్చి విప్లవాలనుగూర్చి అమ్మ చెప్పింది. కాని, లారీలనుగూర్చి ఈ తన్నులాటలనుగూర్చి అమ్మ చెప్పలేదు. అంటే అలాచెయ్యడం ప్రతిమనిషికీ సాధ్యమేగా.

వాస్తవాలనుగూర్చి సరియైన అవగాహనలేని రవికో ఉండేది కేవలం వెఱ్ఱి ఆవేశం సినిమామత్తు సినిమాను గూర్చిన ఆలోచనలతో తల పగిలిపోతుంది రవికి. మత్తుగా ఉంది, ఏదో చెయ్యాలి. దేశానికేదో ఇవ్వాలి! తను చూస్తున్న అన్యాయాల నెదుర్కోవాలి. అన్యాయం ఏమిటి? న్యాయంగానిది. న్యాయమంటే ధర్మసమ్మతమైనది.

రారా! రవీ ఆడుకుందాం, దాగుడుమూతలు. ఒకడు దొంగలచే గోడలు గోతులు త్రిప్పి కన్పించకుండా వెళ్ళిపోతాడు.

ఒరేయ్ రవీ! రాజా వచ్చేస్తున్నాడు లారీలోకి దూకెయ్యరా!

రాజా దూరంగా పరిగెత్తుతున్నాడు.

మరింకా ఇద్దరు రవి ఫ్రెండ్స్ పందెం పెట్టుకున్నారు.

ఒరేయ్, లారీ పెద్ద బరువుండదురా? అది చూడడానికి అలా ఉంటుందంతే.

కాదురా, అది చాలా బరువుంటుంది. కావాలంటే ఈ కుక్కపిల్లను నేను లారీక్రింద వేసేస్తాను. అది చచ్చిపోతే లారీ బరువున్నట్లు. సరేనా!

సరే.

లారీలు రెండున్నాయి. రెండూ బయలుదేరబోతున్నాయి. రవి గోడమీద ఉన్నాడు. రాజా పరిగెత్తుతున్నాడు. రవి మనస్సులో శివాజికథ ఫ్లాష్‌లా మెరిసింది. తను చూసిన హీరో కన్పిస్తున్నాడు. అంతే ఒక్కసారిగా ఎగిరిదూకాడు.

రవి అంచనా తప్పయింది. రెండులారీలనడుమ కర్కశంగా నలిగిపోయిన రవి! రవి మనస్సులో ఏకైకదీక్ష. కుక్కపిల్లను రక్షించాలి. యాక్సిడెంట్! యాక్సిడెంట్! పల్లెటూళ్లో యాక్సిడెంట్. రవీ! దూరంగా సుచరిత పరిగెత్తోంది.

'నాదేశాన్ని సస్యశ్యామలం చెయ్యడమే కాదు. దేని ద్రోహుల్ని నాశనంచేశాను, బాబూ! రవీ! రవిమాటకు దివంగాలలో మార్మోగుతున్నాయి. అసలు నాజీవితంలో యాక్సిడెంట్స్ తెలియవు తల్లీ! మీబాబు ఆ గోడమీద నుంచి దూకాడు తల్లీ? ఈవృద్ధుడు ఈహత్యలు చూడలేదమ్మా! లారీడ్రైవర్ రోధన. శేఖర్ కళ్ళలో ప్రవహిస్తున్న కన్నీరు - సుచరిత గుండెలు పగిలేలా ఏడుస్తోంది.

ఇందుకు కారణమేమిటి? ఎవరు? ఎందుకు?

ఈనాటి అసందర్భమయిన అనూహ్యమైన సినిమా పీడా!

జాతీయభావాన్నిచ్చి ధర్మాన్ని నెలకొల్పాలని నివడించిన దమనీయమైన మాతృహృదయమా!

అన్నివిషయాలుచూచి వాస్తవాన్ని సమర్థించుకోలేని రవిదా!

అస్తమించిన రవిని అస్తమిస్తున్న రవిని పోల్చుకుంటోంది సుచరిత.

తన పసిడికిరణాలను దాచుకుంటూ రవి అస్తమిస్తున్నాడు.

(సంపూర్ణం)


కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం. 1938

విడి ప్రతి ... 75 పైసలు

సంవత్సర చందా ... రూ. 15-00

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

నేడే చందాదారులుగా చేరండి.

అన్ని హిగ్గిన్ బాథమ్స్ బుక్ స్టాల్సులో దొరుకును.

* కథాంజలి *

నెం. 10, మురుగేశ మొదలివీధి,

మదరాసు - 600 079.